సహాయ కార్యక్రమాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షణ

విశాలాంధ్ర- విజయ నగరం: విజయవాడ బుడమేరు ముంపు ప్రాంతమైన అజిత్ సింగ్ నగర్ లోని లూనా సెంటర్ తదితర ప్రాంతాలలో శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నేటికీ వరద నీరు నిలిచి ఉన్న నేపథ్యంలో నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ కోసం చేపట్టాల్సిన చర్యల గురించి అధికార యంత్రాంగానికి ఆదేశాలిచ్చారు.

గణేష్ మండపాలు, పందిళ్ళకు అనుమతులు తప్పనిసరి : ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 7న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సెప్టెంబరు 6న ప్రజలను కోరారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వారు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.అప్ & క్లిక్ చేసి, నిర్దేశించిన చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలన్నారు. సింగిల్ విండో విధానంతో ప్రజలు సులభంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు పొందవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

సులభంగా అనుమతులు పొందండిలా...

గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు పొందగోరేవారు ముందుగా https://ganeshutsav.అప్ నేవిగేట్ అయ్యి, న్యూ అప్లికేషను మీద క్లిక్ చేసి, దరఖాస్తు చేస్తున్న వ్యక్తి ఫోను నంబరును ఎంటర్ చేస్తే, ఓ.టి.పి. వస్తుందని, ఓ.టి.పి. నంబరు ఎంటర్ చేసిన తరువాత, మొబైల్ నంబరు వెరిఫికేషను పూర్తయి, దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందన్నారు. దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుని పేరు, ఈ మెయిల్ అడ్రసు, చిరునామ, అసోసియేషను/కమిటీ పేరు, గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న స్థలం, చిరునామా వివరాలు, ఏ సబ్ డివిజను, ఏ పోలీసు స్టేషను పరిధిలోకి సదరు ఉత్సవాలు నిర్వహించే స్థలం వస్తున్నది అన్న విషయాలతోపాటు గణేష్ విగ్రహం ఎత్తు, గణేష్ మండపం ఎత్తు వివరాలను నమోదు చేయాలన్నారు. తదనంతరం, దరఖాస్తులో సూచించిన విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పేర్లు, వారి ఫోను నంబర్లును, గణేష్ నిమర్జనం నిర్వహించే తేది, సమయం, నిమర్జనంలో వినియోగించే వాహన వివరాలును నమోదుచేయాలన్నారు.లి దరఖాస్తుదారుడు వివరాలను నమోదు చేసిన తరువాత సంబంధిత అధికారులు ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి, ఆన్లైనులో సూచించిన నగదును చలానాగా మీసేవలో కట్టిన తరువాత ఆన్లైనులో https://ganeshutsav.net/ application Status నేవిగేట్ అయి, దరఖాస్తుదారుని ఫోను నంబరు ఎంటర్ చేసినట్లయితే అనుమతులు మంజూరు చేస్తూ నిరభ్యంతర పత్రం, పాటించాల్సిన నిబంధనలతో కూడినక్యూఆర్ కోడ్ డౌన్లోడు అవుతుందన్నారు. దరఖాస్తుదారుడు డౌన్లోడు చేసుకున్న నో అబ్జక్షన్ సర్టిఫికేటు' (ఎన్.ఓ.సి.) మరియు పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ ను ప్రింట్ తీసి, లేమినేషను చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలుచేపట్టేందుకు వచ్చే అధికారులు పరిశీలించేందుకు అందుబాటులో ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికి పోలీసుశాఖకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వినాయకచవితి జరుపుకుందాం : ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వినాయకచవితి జరుపుకుందామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. నెల్లిమర్లలో శ్రీ రామతీర్థం సేవాసంఘం సమకూర్చిన మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం ఎంపీ పంపిణీచేశారు. మానవ తప్పిదాలవల్ల ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. జీవరాసుల మనుగడ ప్రమాదకరంగా తయారైందని చెప్పారు. ఇలాంటి సమయంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు, నాయకులు కడగల ఆనంద కుమార్, సువ్వాడ రవిశేఖర్, లెంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీనివాసరావు, సేవా సంఘం సభ్యులు రేగాన గోవింద, ముంతా ప్రసాద్ పాల్గొన్నారు.

మొసూరు వలస గిరిజనులు సమస్య పరిష్కారం చేసిన తహశీల్దార్ శ్రీను

విశాలాంధ్ర -బొబ్బిలి: మండలం మొసూరు వలస గిరిజన గ్రామంలో ప్రభుత్వ ఇల్లులు నిర్మాణము కోసం పొజిషన్ పట్టాలు గతంలో పనిచేసిన సంబంధిత శాఖ అధికారులకు దరఖాస్తులు చేసినన్యాయం జరగకపోవడంతో బాధితులు న్యాయం కోసం రాష్ట్ర గిరిజన కమీషన్ చైర్మెన్‌కు అదే గ్రామానికి చెందిన దీసరి జోగంమ తో పాటు మరికొంత మంది పిర్యాదులు చేసారు. సమస్య పరిష్కారం కోసం శుక్రవారం తహశీల్దార్ ఎం శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సర్వేయర్‌లు వెళ్ళి గ్రామంలో సమస్యపై విచారణ చేసి గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష చేసి సమస్య పరిష్కారం కొరకు నివేదిక తయారుచేసి రాష్ట్ర గిరిజన కమీషన్ చైర్మెన్ కు నివేదికను పంపించినట్లు తహశీల్దార్ ఎం శ్రీను తెలిపారు. సమస్య పరిష్కారం చేసిన తహశీల్దార్ ఎం శ్రీను కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ టైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఈనెల 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలో జరగబోయే జాతీయ సబ్ జూనియర్, జూనియర్ టైక్వాండో పోటీలకు జిల్లా నుంచి 7 క్రీడాకారులు పాల్గొంటున్నారు. రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ఈ జాతీయ పోటీలకు అర్హత సాధించారు. పి. పునీత్, వి కుషాల్, ఎస్ సాత్విక్, కే సాహిత్య, చరిత, భవిష్, హర్షినిలు పోటీలకు వెళ్తున్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల గురాన అయ్యలు, సిహెచ్ వేణుగోపాల్ రావులు సైక్లింగ్ అధ్యక్షులు ఎమ్.ఎస్.ఎన్ రాజు, సెపక్తక్రా కార్యదర్శి రాజేష్, కోచ్ సిహెచ్ యశస్విని క్రీడాకారులను అభినందించి, పతకాలు సాధించాలని అభిలషించారు.

గంగ చోళ్ళ పెంటలో పోషకాహార మహోత్సవం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని గంగ చోళ పెంట గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు లో భాగంగా ఐసిడిఎస్ పిఓ నాగమణి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల ఏఎన్ఎం, గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కొండవెలగాడ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -నెల్లిమర్ల: అనకాపల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన అంతర్ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కొండవెలగాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. బట్టు లోకేష్ బ్రాంజ్ మెడల్, వల్లూరు రమాదేవి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి సత్తా చాటిందని వ్యాయామ ఉపాధ్యాయులు పతివాడ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం పతకాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం అభినందించారు.

పర్యావరపరిరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే నాగ మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యం బారిన పడకుండా చెరువులును కాపాడుకోవాలని అన్నారు. వినాయకుని దివ్య ఆశీస్సులుతో ఎటువంటి విఘ్నాలు లేకుండా అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పల్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్, వరుపుల సుధాకర్, సూరిబాబుద్, బొల్ల త్రినాథ్,జక్కపు రవి, వెంకటేష్, లోకేష్ బాబు, రమణబాబు, శేషగిరి, తిరుపతిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం: మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. వివిధ రకాల రసాయనాలను పూసి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల స్థానంలో నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని ఆయన కోరారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ అంబేద్కర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక విగ్రహాల అలంకరణలో రసాయనాల బదులు సహజమైన రంగులనే వాడాలని, తయారీలో, అలంకరణలో, పూజలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, థర్మాకోల్ వాడొద్దని సూచించారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల, అవి పర్యావరణానికి హాని చేయకుండా, నీటిలో సులువుగా కరిగిపోతాయని చెప్పారు. మన భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వ ర్యంలో సుమారు 8 వేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. విజయనగరంలో ఆరుచోట్ల, గజపతినగరం, బొబ్బిలి లో కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ సరిత, డిఎంఅండ్‌హెచ్‌లో డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోస్తనీనదిలో ప్రమాదవశాత్తు మునిగి యువకుడు మృతి

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో ఓయువకుడు ప్రమాదవశాత్తు గోస్తనీనదిలో మునిగి మృత్యువాత పడ్డాడు. ఇందుకు సంభందించిన వివరాలను కుటుంబసభ్యులు, పోలీసులు అందించిన మేరకు జామిలోని ఎస్సీ కాలనీకి చెందిన బోని అజయ్(25) విశాఖలోని పోర్టుట్రస్టులో రోజువారీ కూలీగా పనిచేస్తున్నాడు. వారంలో ఒకరోజు జామికి వస్తుంటాడు. అదే తరహాలో బుధవారం జామి వచ్చిన అజయ్ ఆరోజు రాత్రి స్థానిక గోస్తనీనదిలో చేపలు పట్టేందుకు మరో యువకునితో కలిసి వెళ్ళాడు. అయితే ఈసమయంలో వరద నీరు కారణంగా గోస్తనీనదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో నీటి ఉధృతికి తట్టుకోలేని అజయ్ నదిలో కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం నదిలో అనువణువునా గాలించారు. చివరకు సోమయాజులపాలెం రేవు వద్ద అజయ్ మృత దేహంను గుర్తించారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు జామి ఎస్ఐ వీరబాబు కేసు నమోదు చేసారు. నదిలోనుంచి మృతదేహాన్ని బైటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

ఎంపీడీవోకు సిపిఐ వినతి



విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలైన కృపవలస. దీవెన వలస. రామన్న వలస. సీయోను వలస. చిన్న అక్కేనా వలస గ్రామాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలను కోరుతూ బొబ్బిలిఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ అక్కడే నివాసముంటున్న గిరిజన గ్రామాలను దగ్గరలో ఉన్నటువంటి పంచాయతీల్లో చేర్పించాలని పలుమార్లు ఉన్నత మరియు జిల్లా అధికారులకు తెలియజేసిన ఇంతవరకు గిరిజనుల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వేసిన చందంగా ఉందని . ఇప్పటికైనా అధికారులు స్పందించి దగ్గర్లో ఉన్నటువంటి కాసిం దొర వలస పంచాయతీలో చేర్పించాలని కోరారు. జిల్లా అధికారులు మరియు ఐటిడిఏ అధికారులు తక్షణమే స్పందించి. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలి. గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు మరియు విద్యుత్ సౌకర్యం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. కోట అప్పన్న. సిపిఐ మండల నాయకులు బిహేన్. జీరా.కన్నయ్య. పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 ఏళ్ల జైలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట మండలం బొడ్డవర గ్రామానికి మూడవ తరగతి చదువుతున్న బాలిక తన గ్రామమైన ఇతన్న పాలెం నడుచుకుంటూ వస్తుండగా సాయంత్రం సమయంలో గంధవరపు గోపి(28) కలిగిన పెంట శ్రీరామపురం గంట్యాడ మండలం నకు చెందిన వ్యక్తి తన మోటార్ సైకిల్ పై వచ్చి బలవంతంగా బాలికను బండిపై ఎక్కించుకొని నవోదయ పాఠశాల దగ్గరలో ఉన్న తోటలోకి తీసుకువెళ్లి అత్యాచారం చేయగా, బాలిక తల్లి (27/ 11 /2018) రోజున ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిడ్నాప్ రేప్ సెక్షన్పై కేసు నమోదు చేయగా ఎస్డిపిఓ ది సూర్య శ్రావణ్ కుమార్ (డి.ఎస్.పి, విజయనగరం), పి వీరాంజనేయ రెడ్డి అను వారు ముద్దాయిని రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు చేశారు ఈ క్రమంలో ముద్దాయి అయినటువంటి గంధవరం గోపి పై పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం శంకర్రావు వాదనలను అనుసరించి ఫోక్సో కోర్టు విజయనగరం జడ్జ్ నాగమణి నేరము రుజువు పరిచే 20 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 11,500 జరిమానాను విధించారు ఈ విషయాన్ని శృంగవరపుకోట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విఎన్ మూర్తి మీడియాకు తెలియజేశారు

మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు పట్ల కఠిన చర్యలు

డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: యువకులు విద్యార్థులు మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు సేవించి రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు తెలిపారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ యువత విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలుగా కావద్దని మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు ఎంతటి వారైనా గంజాయి సేవించిన పట్టుబడిన వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది కాబట్టి వారు వీటి పట్ల దూరంగా ఉండాలని వీటిపై పోలీసులు నిరంతరం నిఘ ఉంటుందని కాబట్టి గ్రామాల్లోని యువత యువకులు జాగ్రత్తగా ఉండాలని కోరారు అలాగే గ్రామాల్లో పలుచోట్ల పేకాట జరుగుతున్నట్లు మాకు సమాచారం వస్తుంది కావున వాటి పట్ల కూడా గ్రామాల్లోని యువత యువకులు వాటికి దూరంగా ఉండాలని కోరారు మన డెంకాడ మండల పరిధిలో ఎక్కడైనా గంజా వంటి మత్తు పదార్థాలకు అడిక్ట్ అయ్యి రవాణా చేసిన. స్టోర్ చేసిన వినియోగించిన క్రిమినల్ కేసులు తప్పవు. మండల పరిధిలో గంజా విషయంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది. స్టూడెంట్స్ అయినా కేసులు తప్పవని తెలియజేస్తూ.స్టూడెంట్స్ మీ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని కోరారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొత్తవలస: భారీ వర్షాల కారణంగా వరదల్లో చిక్కుకున్న విజయవాడ ప్రజలకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు సి.పి.ఐ. రాష్ట్ర రైతు సంఘ జిల్లా నాయకులు, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పల రాజు తెలిపారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో దాతల నుంచి రూ.6410 విరాళం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.కోట మండల కార్యదర్శి కండి పల్లి భీముడు, పలమరశెట్టి బండీలు పాల్గొన్నారు. విరాళాలు అందచేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

జిరాయితీ భూమిలో కట్టిన గోడ కూల్చేసారని ఫిర్యాదు

విశాలాంధ్ర-భోగాపురం: జిరాయితి భూమిలో కట్టిన గోడను అన్యాయంగా కూల్చేసారని లింగాలవలస గ్రామానికి చెందిన ముని సన్యాసినాయుడు పోలీసులతో పాటు తహసిల్దార్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మేము కొంత జిరాయితీ భూమిని అమ్మి మిగతాది ఉంచుకొని అందులో గోడ కట్టుకున్నామని అన్నారు. కానీ కావాలని కొంతమంది వ్యక్తులు మా గోడను కూల్చేశారని అన్నారు. దీనికి సంబంధించిన వన్ బి, అడంగల్ నా పేరు మీదే ఉన్నాయని అన్నారు. గతంలో కూడా దీనిపై ఫిర్యాదు చేస్తే అధికారుల సమక్షంలో సర్వే చేసిన తర్వాత గోడ కట్టడం జరిగిందని అన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులపై గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే తహసిల్దార్ కూడా వినిపించడం జరిపి న్యాయం చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.

సత్య కళాశాలలో కెరీర్స్ ఇన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ & పీజీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు కెరీర్స్ ఇన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై సెమినార్ ను ఇన్విక్టా కెరీర్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ డైరక్టర్ సౌమ్యదిప్ చక్రబొర్తి తో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు క్రొత్తగా వస్తున్న టెక్నాలజీలు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్సు 6జి లాంటి కమ్యూనికేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో విద్యార్థులు కెరీర్ మార్గాలను ఎలా రూపొందించాలో వివరించి ఉద్యోగ అవకాశాల కోసం తెలిపారు. విద్యార్థులు తమ సామర్థ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలను వివరించారు.గ్లోబల్ టెక్నాలజీ మార్కెట్ లో పోటీ తత్వం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అనుకూలంగా మారటానికి అవసరమైన నైపుణ్యాలను మౌలికంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ సెమినార్ విద్యార్థులకు భవిష్యత్తు లో వున్న అవకాశాలను అవగాహన చేసుకోవడానికి, సమర్థతను పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది అని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు అన్నారు. కార్యమంలో ఇన్విక్టా డైరక్టర్ కృష్ణ మోహన్ , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, విద్యార్థులు పాల్గొన్నారు. ..

నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం, : జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 న అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ మాత్రలు 1 నుండి 19 ఏళ్ళ మధ్య ఉన్నఅందరి పిల్లలకు వేయడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాత్రల పంపిణీ పై సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో నమోదు కాని పిల్లలకు , కిషోర బాలలకు , అంగన్వాడీ పిల్లలకు, అన్ని పాఠశాలాల్లో, కళాశాలల్లో , వసతి గృహాలలోని పిల్లలకు, వసతి గృహాలలో వంట చేసే వారు కూడా ఈ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. ఏ ఒక్కరైన 17 న వేసుకొనక పోతే మరల 20 వ తేదీన కూడా వేస్తారని, ఈ మాత్రలు భోజనం చేసిన అర గంట తర్వాత వేసుకోవాలని తెలిపారు. ఈ మాత్రలు వేసుకొన్న తర్వాత కొంచం వికారం, వంతులు, నీరసం వంటివి వస్తే రావచ్చునని, అయితే కొద్దిసేపటికే తగ్గిపోతుందని, కంగారు పడవలసిన అవసరం లేదని తెలిపారు. మాత్రల వినియోగం పై విస్తృతంగా ప్రచారం గావించాలని, ఐసిడిఎస్ ద్వారా, డిఈఓ, డిఆర్‌డిఏ ల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని ఆయా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ పై పోస్టర్లు ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కర రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.అప్పల నాయుడు, రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమం జిల్లా కో ఆర్డినేటర్ డా.సుబ్రహ్మణ్యం, డి.పి.ఓ శ్రీధర్ రాజా, ఐ.సి.డి.ఎస్.పి.డి శాంతకుమారి, జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ కుమార్, ఆర్.ఐ.ఓ భీమ శంకర్, పాల్గొన్నారు.

కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్య వంతమైన సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర-విజయనగరం : వాయు కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సరిత పిలుపునిచ్చారు. ఈరోజు అంతర్జాతీయ నీలి ఆకాశం కోసం స్వచ్ఛమైన గాలి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. కోట వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ మూడు లాంతర్లు, గంటస్తంభం, మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం నగరపాలక సంస్థ ప్రజారోగ్యఅధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం వాయు కాలుష్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. దీనివల్ల మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్లనే అనేక రోగాలు, రుగ్మతలకు కారణమవుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మీథేన్ ఉద్గారాలు పెరగడం వల్ల ఆకాశంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. స్వచ్ఛమైన వాయువును నిలబెట్టుకోవాలంటే కాలుష్య కారకాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేదంటే రానున్న రోజుల్లో వాయు కాలుష్యం వల్ల పెను సవాళ్ళు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త ఫిర్యాదుపై ఆర్డీవో పరిశీలన

విశాలాంధ్ర-జామి: తన జిరాయితీ స్థలంలో విశాఖ-రాయపూర్ హైవే నిర్మాణదారులు అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేసారని జామికి చెందిన నెక్కలి సత్యనారాయణ అనే రైతు లోకాయుక్తను ఆశ్రయించడంతో లోకాయుక్త ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్‌డివో సూర్యకళ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలన చేసారు. వివరాల్లోకి వెళితే జామిరెవెన్యూలోని సర్వే నెం.575 లో45.60 ఎకరాలలో కొత్త చెరువు ఉంది. ఈచెరువులో జాతీయ రహదారి నిర్మాణానికి మైనింగ్‌శాఖ,ఇరిగేషన్ శాఖలు అవసరమైన మట్టిత్రవ్వకాలకు అనుమతులు ఇచ్చాయి. ఈసమయంలో ఈచెరువుకు ఆనుకుని ఉన్న సర్వే 624-బిలోని 92 సెంట్లు తన సొంత జిరాయితీ స్థలంలో హైవే నిర్మాణదారులు అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేసారని నెక్కలి సత్యనారాయణ లోకాయుక్తకు ఫిర్యాదు చేసారు. ఈమేరకు లోకాయుక్తనుంచి వచ్చిన ఆదేశాలనుసారంగా ఆర్‌డివో శుక్రవారం చెరువును పరిశీలించారు. ఆమెకు స్థానిక తహశీల్దార్ ఐ.కృష్ణలత, డిప్యూటీ తహశీల్దార్ సునీత,ఆర్ఐ శ్రీదేవితోపాటు మండల సర్వేయర్ ఖాదర్ అవగాహన కల్పించారు. అలాగే ఇరిగేషన్‌కు చెందిన డిఇ, ఎఇలు, మైనింగ్ శాఖకు చెందిన రాయల్టీ ఇన్స్‌పెక్టర్, హైవే నిర్మాణదారులైన పిఎస్‌కె కంపెనీ ప్రతినిధులు దనియాల చరణ్, బాల నాగేంద్ర హాజరయ్యారు. తాము చెరువులో మట్టిని తరలించడం జరిగిందని, ప్రవేటు స్థలంలో తీయలేదని నిర్మాణదారులు తెలిపారు. అయితే ప్రస్తుతం చెరువులో పూర్తి స్థాయిలో నీరు ఉండడంతో పరిశీలనకు అనుకూలంగా లేదని అధికారులు తెలిపారు. దీంతో ఆర్‌డివో అక్కడనుంచి వెళ్ళిపోయారు.

వాసవీ క్లబ్ వారోత్సవాలలో జర్నలిస్టులకు సన్మానం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7 వ తేదీ వరకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఆత్మకూరి సాంబమూర్తి తెలియజేసారు. శుక్రవారం ఆర్యవైశ్య వెల్ఫేయిర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు మొక్కలు నాటడం,రక్తదానం, ప్రకృతి పరిరక్షణ అంశాలపై అవగాహన సదస్సులు కల్పించినట్లు చెప్పారు. నిరంతరం తమ వార్తలు ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసే జర్నలిస్టులను సత్కరించటం మా బాధ్యతగా భావించి, అక్షరకెరటం, భక్తి సమాచారం సంపాదకులు కె.జె.శర్మ,సముద్రాల నాగరాజు, ప్రజాశక్తి విలేకరి పి.ప్రసాదరావు లను సన్మానిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ గుంపిన నారాయణరావు, వైస్ గవర్నర్ ఆలవెల్లి శేఖర్, క్లబ్ అధ్యక్షుడు చెన్నా బుచ్చి జనార్ధనరావు, కార్యదర్శి కట్టమూరి రత్నారావు, తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చాలు ఆ రోడ్డు ప్రయాణం నరకమే...



విశాలాంధ్ర-చీపురుపల్లి : చిన్నపాటి చినుకు పడితే చాలు చెత్తడి చిత్తడిగా మారడంతో పాటు గోతుకుల మయమైన ఆ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే పాదాచార్యులు కాదు, వాహన చోదకులు పోలీసులు సైతం భయపడుతుంటారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి చీపురుపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంతో పాటు చీపురుపల్లి రైల్వే స్టేషన్కు అనుసంధానంగా ఉన్న ఈ రహదారి చినుకు పడితే చాలు ఈ రోడ్డుగుండా ప్రయాణం నరకప్రాయమే. రైల్వే స్టేషన్ తో పాటు పోలీస్‌స్టేషన్ కి పాత హరిజన వీధి దేవాంగుల వీధికి అనుసందమైన ఈ రహదారి రైల్వే స్టేషన్ మీదుగా జివిఆర్ ప్రభుత్వ కళాశాలకు నడుచుకొని వెళ్లే విద్యార్థులకు సైతం ఈ రహదారి ఉపయోగపడుతుంది. ఇటీవల రోజు వర్షాలు కురవడంతో ఎంతో మందికి ఉపయోగకరమైన రహదారి నరకప్రా యంగా మారింది.. ప్రత్యేకించి ఈ రహదారిలో సర్వాగీ మైనింగ్ కంపెనీ లారీలతోపాటు, రైల్వే స్టేషన్ కి సంబంధించి గూడ్స్ వెహికల్ పార్సెల్ సర్వీసులు కూడా భారీ వాహనాలను ఈ రహదారి ఉండనే నడుపుకుంటారు. దీని కారణంగా నిత్యం ఈ రహదారి గతుకులమయం కావడం గమనార్హ. ప్రత్యేకించి వర్షాలు పడే సమయంలో ఈ రహదారి పూర్తిగా బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

విశాలాంధ్ర ➤ విజయనగరం
పేజీ : 2
శనివారం 7, సెప్టెంబర్ 2024

పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి: డిపిఓ. శ్రీధర్ రాజా

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని డిపిఓ శ్రీదర్ రాజా ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ సుబ్రమణ్యం పంచాయితీ కార్యదర్శులు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథిగా డిపిఓ హాజరయ్యారు. వర్షాల కారణంగా మురుగు కాలవలు పొంగి గ్రామాలలోపారిశుద్ధ్య సమస్యల తలెత్త అవకాశాన్ని నివారించాలన్నారు. తాగునీటి పైప్లైన్ లు లీకేజీల ద్వారా నీరు కలుషితం కాకుండా మరమ్మతులు పనులు చేయించాలనికోరారు. ట్యాంకులు క్లోరినేషన్ చేయించాలని అలాగే గ్రామాల్లో ఫాగింగ్ చేపట్టి దోమల ద్వారా ప్రబలేవ్యాధులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం ...పర్యావరణాన్ని కాపాడుకుందాం ...

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ అన్నారు శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రజా రవాణా అధికారికి సిహెచ్ అప్పలనారాయణ, డిపో మేనేజర్ శ్రీనివాసరావు లకు విజయనగరం యూత్ ఫౌండేషన్ వారు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ అప్పలనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని, ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ తయారీ విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. కాలుష్య నివారణలో భాగంగా ప్రతిఒక్కరూ మట్టి గణపతులను పూజించి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించినట్ల అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో .విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తామాష్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు ,రాము, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం .

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వినాయకచవితి సందర్భంగా స్థానిక కోట జంక్షన్ వద్ద విజయనగరం యూత్ పౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని, చెరువులు, ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణాన్ని ఎక్కువగా హానికరమని పేర్కొన్నారు. పర్యావరణ హితాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని .విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తామాష్ కోరారు. కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు ,రాము, విజయ్, రఘురామరాజు, వినయ్, సాయి చేకూరి. శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

జనసైనికులు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక 42వ డివిజన్,కామాక్షి నగర్, అయ్యన్నపేట జంక్షన్ వద్ద జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) ఆధ్వర్యంలో మూడు వందల మట్టివినాయక ప్రతిమలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టామని అన్నారు. కృత్రిమగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారుచేసిన గణపతిని నిమజ్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవాలపై ప్రభావం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం యువత వత్రి సాయి కుమార్,రామకృష్ణ, శ్రీరామ్, వై. రాజు, చైతన్య, శ్రీను, వాసు, రమేష్ పాల్గొన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని శుక్రవారం జగదాంబ నగర్, ఎల్. బి. జి. నగర్, లో మట్టి వినాయక బొమ్మలను పంచిపెట్టారు. ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ 102 మాజీ గవర్నర్,క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ ప్రతీయేటా పర్యావరణ పరిరక్షణ లో భాగంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక బొమ్మలను పంచిపెడతామని, ప్రతీ ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 102 మాజీ గవర్నర్ ఎడ్ల గణేష్, క్లబ్ గౌరవ సలహాదారులు, ఎలక్ట్ గవర్నర్ ఎ.తిరుపతిరావు, క్లబ్ ఉపాధ్యక్షులు వల్లూరి శ్రీనివాసరావు,క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ, పెనుమత్స అప్పలరాజు, జి. ప్రకాశరావు (ఎస్సై),త్యాడ ప్రసాదరావు (గోపి), కనపాక నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ జోలికి పోవొద్దు...



విశాలాంధ్ర-శృంగవరపుకోట: గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఆర్.టి.సి.డిపో మేనేజర్ కోటంశెట్టి రమేష్ లాంఛణంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పాదరసం, సీసం, రసాయనాల రంగులు, ధర్మాకోల్ వంటివి వాడి తయారుచేసిన వినాయక విగ్రహాల వలన జలవనరులు కాలుష్యమవుతున్నాయి. జీవవైవిధ్యం నశిస్తుంది. పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. మట్టివినాయక విగ్రహాలనే పూజిద్దాం అన్నారు. జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.సన్ని బాబు, సీనియర్ అసిస్టెంట్ పి.వి.రావు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గౌరీ శంకర్ కోలనీ, శ్రీనివాస కోలనీ తదితర వీధుల్లో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసారు. సిమ్ డైరెక్టర్ వై.విజయలక్ష్మి, పంచాయితీ మాజీ సభ్యుడు బొబ్బిలి అప్పారావు, హృషీకేశ్, లాస్య శ్రీ, రమణమ్మ, అన్నపూర్ణ, హనీ తదితరులు పాల్గొన్నారు.

అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో పంపిణీ...

విశాలాంధ్ర-విజయనగరం : కాలుష్య రహిత వాతావరణాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బ్యాంకు కాలనీలో బాలాజి వాకర్స్ క్లబ్ లో ఆయన మట్టి వినాయక ప్రతిమలను క్లబ్ సభ్యులకు, స్థానికులకు పంపిణీ చేశారు. రంగులు, రసాయనాలు పూయని, మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా వర్యావణాన్ని పరిరక్షిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. వాతావరణ సమతుల్యతను కాపాడంలో తన వంతు బాధ్యతగా గత పదేళ్ల నుండి నగరంలో వివిధ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవనాపు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను అందించడం అలవాటుగా చేసుకున్నామన్నారు. కార్యక్రమం లో బాలాజి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కనక సింహాచలం, కార్యదర్శి రవి, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు ఆదినారాయణ, కృష్ణంరాజు, శ్రీనివాసరాజు, జీవిఎస్ఎన్ రాజు, సుబ్బరాజు, నాగలక్ష్మి, ఫణిరాజులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని జాగరం గ్రామంలో టీడీపీ మహిళా నేత కొటాన వెంకటలక్ష్మి, ఆమె భర్త దేముడులు శుక్రవారం గ్రామస్థులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసారు. తమ సొంత నగదు వెచ్చించి కొనుగోలు చేసిన మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడమే కాకుండా అందరూ వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. మట్టి వినాయకున్ని పూజించడం సాంప్రదాయకంగానే కాకుండా ఆరోగ్యకరమన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-చీపురుపల్లి : శీ సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవ సందర్భంగా ఆదిదేవుడు అయిన విగ్నేశ్వ రునికి వినాయక చవితి సంద ర్భంగా పూజలు నిర్వహించే భక్తులు అందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని ఆసియా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ పిలుపు నిచ్చారు. వినాయక సందర్భంగా భక్తులు పూజించేందుకు ఆసియా స్వచ్ఛం ద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి ప్రతిమలను ఆయన ఉచితముగా పంపిణీ చేశారు. చీపురుపల్లి కొత్త గవిడి వీధి, జి. అగ్రహారం, అంబేద్కర్ కాలాన్ని కోట దుర్గాగుడి దగ్గర ప్రాంతాల్లో ఆశయ యూత్ అసోషి యేషన్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు 300 మట్టి వినాయక ప్రతిమలు నో ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. విఘ్నేశ్వరుని మట్టి ప్రతిమలను వార్డు మెంబర్ మార్పులు శేఖర్, తాడ్డి సీతాలక్ష్మీ ఉపాధ్యాయులు రామయ్య మానవీయత అధ్యక్షుడు బి.వి. గోవిందా రాజులు, రెడ్డి రమణ ఆలయ అర్చకులు చే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ వినాయకచవితి కి ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలనికోరారు. కార్యక్రమంలో మార్పుల్స్ శేఖర్, తాడి సీతాలక్ష్మి పివి రామయ్య, బి.వి గోవిందరాజులు, ఎస్. అప్పారావు, భక్తులు పాల్గొన్నారు.

గద్దె అనురాగ్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: కొత్త గవిడి వీధిలో గద్దె బాబురావు తనయుడు గద్దె అనురాగ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.. తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు గవిడి నాగరాజు యువసేన ఆధ్వర్యం లో మట్టి బొమ్మను-పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాంలి అని కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు మాజీ పట్టణ అధ్యక్షులు రౌతు నారాయణరావు యువ నాయకులు లిగద్దె అనురాగ్లిచౌదరి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యాపకులు గోవిందరాజులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం లో స్టేట్ బ్యాంక్ పక్కన జనసేన పార్టీ గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాధరావు (జగన్) ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పడాల అరుణ ఆమె చేతుల మీదుగా మట్టి వినాయ కుని విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దత్తిరాజేరు మండల అధ్యక్షులు మామిడి దుర్గాప్రసాద్ గజపతినగరం నాయకులు త్రివేది యశ్వంత్ చంద్రశేఖర్ పైడిరాజు ప్రవీణ్ బిజెపి నాయకులు మండపాక భారతి తదితరులు పాల్గొన్నారు

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

దెంకాడ ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: ఈరోజు నుండి జరగబోయే వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి అని దెంకాడ ఎస్సై సన్యాసినాయుడు తెలిపారు వినాయక చవితి పండుగకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానానికి సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా ఉత్సవాలకు సంబంధించిన కమిటీ సభ్యులు వద్ద ఉండాలని అలాగే సంబంధిత వినాయక బొమ్మని నిలబెట్టిన మండపాలలో తప్పనిసరిగా ఒకరు లేదా ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. మైకు ఉపయోగించేవారు మైకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని పర్మిషన్ లో ఉన్న నిబంధన తప్పనిసరిగా పాటించాలని వదంతులను తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అవసరమైనచో వెంటనే పోలీసులు వారిని సంప్రదించండి. ఎక్కడైనా శాంతి భద్రతలకు వికాసం సృష్టించే పనులు చేసిన గొడవలు చేసే విధంగా ప్రవర్తించిన అటువంటి వారిపై పోలీసువారి నిఘ ఉంటుందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వినాయక విగ్రహాల వద్దకు నిమజ్జనం వెళ్లేటప్పుడు భక్తులు మద్యం సేవించి ఉండరాదు ఇందుకు నిర్వహాలు పూర్తి బాధ్యత వహించి తగు చర్యలు తీసుకోవాలని విగ్రహాల వద్ద నోట్ బుక్ (పాయింట్ బుక్) తప్పక ఉండాలని పోలీసు వారు తనిఖీకి వచ్చినప్పుడు చూపించాలని కమిటీ సభ్యులకు దెంకాడ ఎస్సై సన్యాసినాయుడు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని ప్రజలందరూ వినాయక చవితి పండుగను సుఖ సంతోషా జరుపుకోవాలని కోరుతూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ పౌర సమాజాన్ని స్థాపించగలిగేది ఉపాధ్యాయులే...



విశాలాంధ్ర- విజయ నగరం : ఉత్తమ పౌర సమాజాన్ని స్థాపించ గలిగే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఈవినింగ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు జామి అప్పలసూరి, కార్యదర్శి టి.చిన్నారావు అన్నారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా గురువారం రాత్రి ఉడా కాలనీ ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వృత్తులలోకి ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. సన్మాన గ్రహీతలు(ఉపాధ్యాయులు) మాట్లాడుతూ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి, భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన మహనీయుడని కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, దేశం పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని భారత ప్రభుత్వం గుర్తించి భారతరత్నగా గౌరవించడం ఉపాధ్యాయ వృత్తికే గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్, విశ్రాంత ఉపాధ్యాయుడు బగ్గం వెంకట్రావుతో పాటు మరో 11మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవినింగ్ వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎస్.గౌరీ ప్రసాద్, ముఖ్యసలహాదారు టి.చిరంజీవి రావు,నారాయణరావు, ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-రేగిడి/రాజాం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రేగిడి ఆమదాలవలస మండలం పుర్లి,దేవుదళ పంచాయితీలో స్థానిక జనసేన నాయకులు పాలవలస అప్పలనాయుడు ఆర్థిక సౌజన్యంతో రేగిడి ఆమదాలవలస మండల జనసేన పార్టీ సమన్వ యకర్త రెడ్డి బాలకృష్ణ ఆధ్వర్యంలో పుర్లి, పుర్లి పేట, దేవుదళ, గోపెంపేట, ఈ నాలుగు గ్రామాలలో వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజాం నియోజకవర్గం జనసేన నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.పి.రాజు, మరియు జనసేన పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు, హైకోర్టు అడ్వకేట్ మామిడి ఆనంద్ నాయుడు హాజరు అయ్యారు. మట్టి వినాయక విగ్రహాలను నాయకులు యు.పి.రాజు, ఆనంద్నాయుడు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు యు.పి.రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిమలనే పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం నాయకులు పల్లి రఘు, మామిడి వైభవ్ రాజ్, సుంకర జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం స్థానిక కమ్మ వీధి జంక్షన్లో మట్టి వినాయక విగ్రహాలు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ప్లాస్టిక్ పారిస్ విగ్రహాలను వాడడం వలన అనేక జలరాశులన్నీ కలుషితం అవుతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కే సంజీవరావు, బలివాడ వెంకట రమణారావు, బలివాడ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

లెండిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





విశాలాంధ్ర-డెంకాడ: జొన్నాడ లోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌ను ఆహ్వానించే సంప్రదాయంలో భాగంగా, శుక్రవారం కళాశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య స్వాగత కార్యక్రమం జరిగింది. వివిధ విభాగాలైన ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సిస్టం ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ లలో వారి వారి సీనియర్ విద్యార్థులు విడివిడిగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాలకు అతిధులు గా విచ్చేసిన సంస్థ వైస్ చైర్మన్ పి శ్రీనివాస రావు మరియు సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె. శివ రామ కృష్ణ మాట్లాడుతూ మంచి అభిరుచి తో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం కానిస్తే మాంద్యం వచ్చినా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా నైపుణ్యాలను పొందవచ్చున్నారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ విద్యతో బాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించే సర్టిఫికెట్ కోర్స్ లను అభ్యసించాలని అభిలషించారు. అందుకు లెండి కళాశాలలో అనువైన వాతావరణం కనిపిస్తుందని ప్రకటించారు.వివిధ విభాగపు పూర్వ విద్యార్థులు రాహుల్ కంచి, లక్ష్మణ్ కట్టొజు, సాయి, వరుణ్ అతిధులుగా విచ్చేసి వారి అనుభవాలను పంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ ఇంజినీర్ సమాజ సమస్యల పరిష్కారానికి కృషి చేసే దిశగా వారి విద్యాభ్యాసం జరిగేటట్లు వుండాలని సూచించారు. వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ & కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు కొత్త విద్యార్థులను స్వాగతించే కార్యక్రమం మంచి సంప్రదాయమని, అందుకు కృషి చేసిన సీనియర్ విద్యార్థులను అభినందించారు. దీనిని కొనసాగించి లెండిలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమ నిర్వాహకులుగా వున్నసీనియర్ విద్యార్థులను అభినందించారు. తదనంతరం, దేశభక్తి, మహిళా విముక్తి మరియు ఆనందాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.హరిబాబు తమ్మినేని, కె.వి.నరసింహం, ప్లేస్ మెంట్ డీన్ జి.ప్రకాశబాబు, విభాగాధిపతులు డా.రామారావు, డా.సుబ్బరామయ్య, డా.రాజేంద్ర, డా.ఎం.రాజన్ బాబు, డా వి. ప్రసాద్, జి.సతీష్ , డా.సతీష్ పూజారి, డాక్టర్ పిడి శైలజ, పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న సమావేశ భవనం

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రం లో సమావేశ భవనం శిథిలావస్థకు చేరుకుంది. అదే బిల్డింగ్ లోనే పంచాయితీ రాజ్ శాఖ ఈ ఓ పి ఆర్డీ నీలిమ విధులు నిర్వహిస్తున్నారు. తరుచు ఆ భవనం లోనే సెక్రటరీ లు, పంచాయతీ సర్పంచ్ లు గ్రామ అభివృద్ధి కోసం పలు రకాల ఫైల్లు ఆన్లైన్ లో పొందుపరి చేందుకు ఈ ఈఓపిఆర్డీ ఆఫీస్ లో వర్క్ ఫైల్ నిర్వహించడం జరిగుతుంది అని అంటున్నారు. అలాగే ఈ భవనం లోనే నిరంతరం సమావేశాలు కూడా తరుచుగా నిర్వహిస్తారు. అలాంటప్పుడు వర్షాలు పడేటప్పుడు ఈ భవనం ఎప్పుడు కూలే ప్రమాదం ఉందో, ఇందులో విధులు నిర్వహించే అధికారులకు కానీ, సమావేశం నిర్వహించేటప్పుడు స్థానిక నాయుకులకు కానీ ప్రమాదం పొంచి ఉందని పలువురు అంటున్నారు.సిథిలావస్థకు చేరిన భవనం పై జిల్లా స్థాయి అధికారుల దృష్టి పెట్టాలని స్థానిక పలువురు నాయుకులు కోరుతున్నారు.

బురద రహదారితో ఇబ్బందులు

పట్టించుకోని విమానాశ్రయ నిర్మాణ సంస్థ

విశాలాంధ్ర-భోగాపురం : విమానాశ్ర ప్రహరీ గోడ చుట్టూ ఉన్నజమ్మయ్యపేట వెళ్లే రహదారిపై తారు రోడ్డును తొలగించి మట్టి రోడ్డును వేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు విమానాశ్రయం లోపల నుంచి వరద నీరు ఈ రహదారి పైనుంచి వెళ్తోంది. దీంతో సుమారు నాలుగైదు గ్రామాల ప్రజలు రాకపోకలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలి మారడపాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు కోరాడ తాతారావుఈ రహదారిని బాగు చేయాలని తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. కానీ విమానాశ్రయ నిర్మాణ సంస్థ పట్టించుకోకపోవడం విశేషం. శుక్రవారం ఒక కారు కూడా బురదలో కూరుకుపోయింది. చివరకు ట్రాక్టర్ కు కట్టి బయటకు తీయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారి వలన చాల ఇబ్బందులు పడుతున్నామని ఈ గ్రామాలకు చెందిన ప్రజలు విమానాశ్రయ సంస్థ ప్రధాన గేటు వద్ద ధర్నా చేసేందుకు సిద్ధమవుతున్నారు.

విశ్వశాంతికి సుదర్శన హోమం



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు ,చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ విశ్వశాంతిని కాంక్షిస్తూ సుదర్శన హెూమం చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసి 68వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 1వ తారీకు నుండి ఆరో తారీఖు వరకు స్థానిక శృంగవరపుకోట ఎల్ఐసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల ముగింపు వేడుకలను స్థానిక కార్యాలయంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శృంగవరపుకోట న్యాయస్థానముల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పప్పు కేశవరావు గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ ప్రజలకు దేశానికి చేసినటువంటి సేవలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా తెలియజేస్తూ, జీవిత భీమా సంస్థ మరిన్ని విజయాలను సాధించి పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ మేనేజర్ శ్రీ రాజుగారు మాట్లాడుతూ 1956 నుండి నేటి వరకు జీవిత బీమా సంస్థ సాధించిన పురోగతిని వివరించారు. ఈ వారం రోజులు నిర్వహించిన వివిధ పోటీలలో బహుమతులు సాధించిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఏజెంట్ మిత్రులు డెవలప్మెంట్ ఆఫీసర్లు పట్టాదారులు ప్రజలు చాలామంది పాల్గొని విజయవంతం చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం కంచర్ల వారి నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. స్కూల్ ఉపాధ్యాయులు పొట్నా శ్రీనివాసరావు తన స్వంత ఖర్చుతో విద్యార్థులకు ఈ విగ్రహాలను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు వల్ల చెరువులు, కుంటలు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. మట్టి విగ్రహాలు తిరిగి మట్టిలో కలిసిపోయి పర్యావరణం పరిరక్షించబడుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఏ రోహిణి, ఉపాధ్యాయులు యువియన్ సంతోష్ కుమార్, పి శ్రీరాములు, జె ఈశ్వరరావులు శ్రీనివాస్ రావును అభినందించారు.

బంగారు నాయుడును పరామర్శించిన టీడీపీ నాయకులు



విశాలాంధ్ర-గుర్ల: మాజీ జిల్లా పార్టీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు మండల సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్ల మండలం జమ్ముపేట గ్రామానికి చెందిన కూర్మనెల్లి బంగారు నాయుడు ఆరోగ్యం బాగా లేకపోవడంతో విశాఖపట్నం ఆసుపత్రులు చికిత్స పొందుతూ ఈమధ్య తన సొంత ఇంటికి ఆరోగ్యం కొంత మెరుగుపడంతో వచ్చారు ఆయన ఆరోగ్య పరిస్థితి ని యోగ క్షేమాలు అడిగి తెలుసుకునేందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సన్యాసినాయుడు రామునాయుడు మహేశ్వరరావు కిరణ్ బాబు అప్పలనాయుడు సూర్యనారాయణ శ్రీనివాసరావు మండల నాయకులు యావన్మంది వెళ్లి ఆయన్ని పరామర్శించారు ఆయన ప్రస్తుతం విశాఖపట్నంలో తన కుమారుడు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ప్రస్తుత ఆరోగ్యం బాగానే ఉందని ఆయన తెలిపారు.

ఐసిడిఎస్ ద్వారా ప్రజల అవసరాలపై ఆరా..

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం ఉద్దవోలు గ్రామ పంచాయతీ లో ఉన్న యు.గదబవలస గ్రామంలో జన్మన్ ప్రోగ్రాం నిర్వహించి ఐసిడిఎస్ ద్వారా ప్రజల అవసరాలను అడిగి తెలుసుకోవడమైనది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ బిల్డింగ్ కావాలని ప్రజలు కోరారు. తల్లులకు ,ప్రజలకు పౌష్టికాహారం, ప్రీస్కూల్ విద్య, పరిశుభ్రత, గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ప్రతినిధి కే. విజయప్రసాద్ ఉపసర్పంచ్ ,ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి, సూపర్వైజర్, పంచాయితీ సెక్రటరీ, అంగన్వాడీ కార్యకర్తలు హాజరైయ్యారని ఐసిడిఎస్ సిబ్బంది తెలిపారు .

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ ఆ దేశానుసారం కోమటిపల్లి గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ వసంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలును పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, జనసేన నాయకులు శివరామకృష్ణ, చిల్లా విజయ్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర-రాజాం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పాత్రికేయులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజాం ప్రాంతీయ ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. మట్టి వినాయకుడిని, పూజించి.. ప్రకృతిని కాపాడేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్తో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించడం వలన నీరు కలుషితమవుతుందన్నారు.